వికసించిన అరుదైన బ్రహ్మ కమలం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక నువ్వులగుంట వీధిలోని మహారాణి సత్రం ఉద్యోగి నక్కా రాజబాబు ఇంటిలో శుక్రవారం బ్రహ్మ కమలం వికసించింది. సంవత్సరానికి ఒకసారి మాత్రమే విరబూసే ఈ బ్రహ్మ కమలం రాత్రి సమయంలో మాత్రమే వికసిస్తుంది. అర్ధరాత్రి దాటిన తర్వాత విరబూసి ఉదయం ముడుచుకుపోతుంది.

వికసించిన బ్రహ్మకమలం

తల్లికి వందనంలో కోత

- స్కూల్స్ ప్రారంభానికే ఇస్తామన్న ప్రభుత్వం
- రూ.13 వేలకు కుదింపు
- అనర్హుల జాబితాలోకి వందలాది మంది

ప్రజాశక్తి-కాకినాడ పరిస్థితి

సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి రూ.15 వేల చొప్పున జమ చేస్తామని ఎన్నికల ముందు కూటమి పెద్దలు పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. నీకు 15 వేలు, నీకు 15 వేలు, నీకు 15 వేలు అంటూ ఉదరగొట్టారు. ఇద్దరు ఉంటే రూ.30 వేలు, ముగ్గురు ఉంటే రూ.45 వేలు ఇస్తామంటూ చెప్పుకొచ్చారు. తీరా అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన నేపథ్యంలో ఎట్టకేలకు తల్లికి వందనం పథకం సొమ్ములు తల్లుల ఖాతాల్లో జమ అవ్వడం మొదలయ్యాయి. తొలుత ప్రభుత్వం ఈనెలాఖరులోగా జాబితాలు సిద్ధం చేసి వచ్చే నెలలో సొమ్ములు జమ చేస్తామని ప్రకటించారు. అయితే క్షేత్ర స్థాయిలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తిన నేపథ్యంలో చివరకు రెండో రోజు పలువురు ఖాతాల్లో సొమ్ములు పడుతున్నాయి. పాఠశాలలు తెరిచే నాటికే జమ చేస్తామని తొలత చెప్పుకొచ్చారు. ఆ తర్వాత పాఠశాలలు తెరిచిన వెంటనే ఇస్తామన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 12న పాఠశాలలు పున్ణ ప్రారంభం కాగానే తల్లికి వందనం సొమ్ములు ఖాతాల్లో పడతాయని చెప్పగా 13 నుంచి పడుతూ వస్తున్నాయి. ఇప్పటి వరకు చెప్పినట్లుగా రూ. 15 వేలు కాదు 13 వేలే జమ అవుతున్నాయని తల్లులు చెబుతున్నారు.

వేసవి సెలవులు ముగిశాయి. విద్యార్థులు గురువారం నుంచి బడిబాట పట్టారు. జిల్లావ్యాప్తంగా 1,260 ప్రభుత్వ, 20 ఎయిడెడ్, 596 ప్రైవేట్ పాఠశాలలు పున్ణ ప్రారంభమయ్యాయి. వీటిల్లో మొత్తం 2,89,779 మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 1,21,513మంది, ఎయిడెడ్ పాఠశాలల్లో 3,295 మంది, ప్రైవేట్ పాఠశాలల్లో 1,64,971 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ప్రభుత్వం అందించనున్న తల్లికి వందనం పథకానికి హాజరు నిబంధనను విధించింది. బడికి వెళ్లే ప్రతి విద్యార్థికీ తల్లికి వందనం కింద రూ.15 వేల ఆర్థికసాయం అందిస్తామని టిడిపి కూటమి సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. దారిద్ర్య రేఖ దిగువ (బిపిఎల్) ఉన్న వారికి ఈ పథకం అమలవుతుందని పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ జిఒ 29ను విడుదల చేశారు. 1 నుంచి 12వ తరగతి విద్యార్థుల వరకు ఈ పథకం కింద రూ.15 వేలు అందిస్తామని పేర్కొన్నారు. ఇది పొందాలంటే విద్యార్థి హాజరు 75 శాతం ఉండాలనే షరతు విధించారు.



గందరగోళం

గత ప్రభుత్వం అమలు చేసిన అమ్మఒడి పథకానికి కూటమి ప్రభుత్వం 'తల్లికి వందనం'గా మార్పులు చేసి అమలు చేస్తోంది. జగన్ సర్కార్ ఇంట్లో స్కూలు కెళ్లే పిల్లలు ఎంతమంది ఉన్నా ఒక్కరికే ఈ పథకం అమలు చేయగా, తాము మాత్రం ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ ఇస్తామంటూ తల్లికి వందనంపై హామీ ఇచ్చింది. ఆ మేరకు పథకాన్ని అమలు చేయాల్సి ఉంది. గత ప్రభుత్వం కాకినాడ జిల్లాలో 2022-23 సంవత్సరంలో 1,86,708 మందికి రూ.280.06 కోట్ల 'అమ్మఒడి' అందించారు. కూటమి సర్కారు ఇంట్లో ఉన్న వారందరికీ ఇస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో జిల్లాలో 2024-25 విద్యా సంవత్సరంలో ఒకటి నుంచి 10వ తరగతి వరకు అన్ని ఎయిడెడ్, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 2.89 లక్షల మందికి పైనే విద్యార్థులు చదువుతున్నారు. ఇప్పుడు వీరందరికీ 'తల్లికి వందనం'లో సొమ్ములు అందజేయాల్సి ఉంది. గురువారం నుంచి పాఠశాలలు తెరిచిన నేపథ్యంలో అందరికీ పథకం కింద సొమ్ములు జమ కావాల్సి ఉంది.

నేడే తల్లికి వందనం అంటూ కూటమి ప్రభుత్వం ప్రకటనలు కూడా ఇచ్చింది. సుపరిపాలనకు ఏడాది పేరుతో ఈ ప్రకటన వెలువడింది. అయితే గత ఏడాది ఇవ్వాల్సిన రూ.15 వేలు అంశంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు. ఈ ఏడాది నుంచి మాత్రమే ఇస్తున్నారు. రూ.2 వేలు కోత విధించి రూ.13 వేలు ఇస్తుండడంతో తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముందు ప్రకటించిన విధంగా రూ.15 వేలు జమ చేయాలని, గతేడాది బకాయి కూడా ఇవ్వాలని ఈ సందర్భంగా కోరుతున్నారు. మరోవైపు ఇప్పుడున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పథకం వర్తిస్తుందా లేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది.

లబ్ధిదారుల సంఖ్యలో భారీగా కోత

ప్రస్తుతం అనేకమందికి తల్లికి వందనం సొమ్ములు జమ అవుతున్నాయి. లబ్ధిదారుల సంఖ్యలో భారీగా కోత విదిస్తున్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే అనేక నిబంధనలు పెట్టారు. కుటుంబ ఆదాయం గ్రామాల్లో నెలకు రూ.10 వేలు, పట్టణాల్లో రూ.12 వేల లోపు ఉండాలి. రైస్ కార్డు ఉండాలి. ట్యాక్సీ, ట్రాక్టర్, ఆటో సహా ఎలాంటి ఫోర్ వీలర్స్ ఉండకూడదు. ఫ్యామిలీకి 3 ఎకరాల్లోపు మాగాణి, లేదా 10 ఎకరాల్లోపు పొడి భూమి, లేదా రెండూ కలిపి 10 ఎకరాల్లోపు ఉండాలి. మున్సిపాలిటీ పరిధిలో అనగా పట్టణ ప్రాంతాలలో 1000 చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన ప్రాపర్టీ ఉండకూడదు. కరెంట్ బిల్ నెలకు 300 యూనిట్లు దాటకూడదు. (12 నెలల సగటు తీసుకుంటారు). విద్యార్థుల హాజరు కచ్చితంగా 75 శాతం హాజరు ఉండాలి. కుటుంబంలో ఎవరు ప్రభుత్వ రిటైర్డ్ పెన్షనను గానీ, ప్రభుత్వ ఉద్యోగి ఉండకూడదు అంటూ అనేక రకాల షరతులు పెట్టారు. దీంతో అనేక మంది అనర్హత జాబితాలోకి చేరాలి. ఉదాహరణకు పిఠాపురం పట్టణంలో 3వ సచివాలయం పరిధిలో 5, 6 వార్డులు ఉన్నాయి. 425 మందిని తొలుత అర్హుల జాబితాలోకి చేర్చారు ఆ తర్వాత నిబంధనలో విధించడంతో 274 మందికి మాత్రమే తల్లికి వందనం ఇస్తున్నారు మిగిలిన 151 మందికి మొండి చేయి చూపారు. డ్రైవర్స్ కాలనీలో 239 మందిని అర్హులుగా గుర్తించి, 68 మందిని వివిధ కారణాలు చూపుతూ అనర్హత జాబితాలోకి చేర్చారు. ఇలా అనేకమందికి తల్లికి వందనంలో కోత పడుతోంది. ప్రభుత్వం నిబంధనలను సడలించి తొలిత ప్రకటించిన విధంగా అందరికీ తల్లికి వందనం ఇవ్వాలని రూ.15 వేలు చొప్పున జమ చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

17న పాలస్తీనా సంఘీభావ దినం

ప్రజాశక్తి-కాకినాడ

జూన్ 17న పాలస్తీనా సంఘీభావ దినంగా పాటించాలని వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్‌లో సిపిఐ జిల్లా కార్యదర్శి కె.బోడకొండ అధ్యక్షతన వామపక్ష పార్టీల సమావేశం నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి కె.బోడకొండ, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా నాయకులు ఏగుపాటి అర్జునరావు, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి జె.వెంకటేశ్వర్లు మాట్లాడారు. గాజాలోని పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ ప్రభుత్వం సాగిస్తున్న ఊచకోతను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. 20 మాసాలకు పైగా ఇజ్రాయిల్ చేస్తున్న దాడుల్లో 55 వేల మందికి పైగా పాలస్తీనియన్లు మరణించారని, వీరిలో మహిళలు, చిన్నారులే అధికంగా ఉన్నారని తెలిపారు. ఆసుపత్రులు, పాఠశాలలు, శరణార్థుల కేంద్రాలు సహా కీలకమైన మౌలిక వసతులన్నింటినీ ఉద్దేశపూర్వకంగా నాశనం చేశారని తెలిపారు. భారత ప్రభుత్వం ఇజ్రాయిల్ పట్ల మెతక వైఖరిని అవలంబిస్తోందని, వలసవాద వ్యతిరేక సంఘీభావం, జాతి విమోచన ఉద్యమాలకు మద్దతునిస్తూ భారత్ సుదీర్ఘకాలంగా అనుసరిస్తూ వచ్చిన వలసవాద వ్యతిరేక, జాతి విమోచన ఉద్యమాలకు మద్దతు ఇచ్చే విదేశాంగ విధానం నుండి వెనక్కి తగ్గడం సిగ్గుచేటని వారు విమర్శించారు. పాలస్తీనా ప్రయోజనాలకు ఇప్పటివరకు మన దేశం ఇచ్చిన చారిత్రక మద్దతుకు అనుగుణంగా భారత ప్రభుత్వం సూత్రబద్ధమైన వైఖరి తీసుకోవాలని, భారతదేశం పాలస్తీనా ప్రజలకు సంఘీభావం ప్రకటించి, ఇజ్రాయిల్‌కు సైనిక, భద్రతా సహకారాన్ని తక్షణమే నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. పాలస్తీనీయులపై ఇజ్రాయిల్ మారణకాండ, వివక్ష, ఆక్రమణలకు వ్యతిరేకంగా ఈ నెల 17న జిల్లా అంతటా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సంఘీభావ ప్రదర్శనలు, నిరసన ర్యాలీలు నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. అదే రోజు సాయంత్రం 5 గంటలకు కాకినాడ బాలాజీ చెరువు నుంచి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఈ నిరసన కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వామపక్ష నాయకులు ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు దువ్వా శేషబాబ్జి, కెఎస్.శ్రీనివాస్, ఎం.రాజశేఖర్, సిపిఐ నాయకురాలు భవాని పాల్గొన్నారు.

సమావేశంలో చర్చిస్తున్న వామపక్ష పార్టీల నాయకులు

విమాన ప్రమాద మృతులకు సంతాపం

ప్రజాశక్తి - పెద్దాపురం

సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం 38 వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న సమ్మె శిబిరంలో ఇంజనీరింగ్ కార్మికులు అహమదాబాద్ లో జరిగిన విమాన ప్రమాదంలో మతులకు శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కార్మిక సంఘం అధ్యక్షుడు సుంకర నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు బాసిన భద్రరావు, కె.వెంకటరమణ, ఆకుల రామకష్ణ, వాకాడ భాస్కర్ మలిపెద్ది భద్రరావు, మహాపాతిన అరుణ్ కుమార్, పి.శ్రీను, డి.రాజు, జి.నాగేశ్వరరావు, ఎన్.శివకుమార్, శంకర సత్తిరాజు, జి.సతీష్, టి.సాయి, బి.భద్రరావు, ఒ.సోనియా, ఎస్‌కె.బషీర్, బొమ్మన రవికుమార్, పి.ప్రశాంత్, శ్రీనివాస్, అయ్యప్పస్వామి పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఇంజనీరింగ్ కార్మికులు

సమాచార శాఖ ఉద్యోగుల సేవలు భేష్..

ప్రజాశక్తి-కాకినాడ

సమాచార, పౌర సంబంధాల శాఖలో ముగ్గురు ఉద్యోగులకు శుక్రవారం వారి బదిలీ సందర్భంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఉద్యోగుల సేవలను ఉన్నతాధికారులు, సిబ్బంది కొనియాడారు. డివిజనల్ పిఆర్ఒ పి.రవి అంబేద్కర్ కోనసీమ జిల్లాకు, ఆడియో విజువల్ సూపర్‌వైజర్ జి.ధర్మరాజు ఏలూరు జిల్లాకు, రికార్డు అసిస్టెంట్ సిహెచ్.పద్మ తూర్పు గోదావరి జిల్లాకు బదిలీ అయ్యారు. వీరిని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి డి.నాగార్జున, సహాయక కార్యనిర్వాహక ఇంజనీరు సి.బాబూరావు, ఇతర సిబ్బంది హాజరై అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వీడ్కోలు సభలో సీనియర్ అసిస్టెంట్ బషీర్, పిఆర్ఒ ఎస్.అజయ్, కార్యాలయ సిబ్బంది ఎన్.సూరయ్య, ఆర్ఎస్.కుమార్, భారతి, సిహెచ్.నరేష్, ఐ.నాగార్జున, గోపీకృష్ణ, మాధవకృష్ణ, జె.సతీశ్ బాబు, సూర్యనారాయణ మూర్తి పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని రోడ్డు వెంబడి ఆక్రమణలను సిఐ జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో తొలగించారు. అనంతరం వాహన తనిఖీలు చేసి వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు పరిశీలించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వాహన చోదకులకు చాలానాలు విధించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వాహనదారులందరూ డ్రైవింగ్ లైసెన్సులు, వాహనానికి బంధించిన అన్ని పత్రాలనూ వెంట ఉంచుకోవాలని సూచించారు.

కార్టూ'నిజం'



నిత్యాన్నదానానికి రూ.1.01 లక్షల విరాళం

ప్రజాశక్తి- సామర్లకోట

సామర్లకోట కుమార రామ భీమేశ్వరాలయ నిత్యాన్నదాన ట్రస్ట్‌కు సామర్లకోట వాస్తవ్యులు పస్తుల శ్రీసత్య సూర్యనారాయణ, రత్నలీల దంపతులు రూ.1,01,116 విరాళం అందజేశారు. శుక్రవారం ఆలయ అధికారి బళ్ల నీలకంఠంకు వారు ఈ విరాళాన్ని అందజేశారు. అనంతరం దాతలకు ఆలయ నంది మండపంలో స్వామి వారి తీర్థ ప్రసాధములు, స్వామివారి చిత్రపటం అందించారు. అనంతరం ఆలయ అర్చకులు, వేద పండితులు వేద ఆశీర్వచనం అందజేసారు.

భీమేశ్వరాలయంలో తెలంగాణ ఎసిపి పూజలు

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట శ్రీకుమార రామ భీమేశ్వరాలయంలో తెలంగాణా రాష్ట్రం సైబరాబాద్ ఎసిపి పద్మజ కుటుంబం ప్రత్యేక పూజలు చేపట్టారు. శుక్రవారం ఆలయానికి వచ్చిన ఎసిపి కుటుంబానికి ఆలయ ఇఒ బళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో ఆలయ పండితులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎసిపి కుటుంబం భీమేశ్వర స్వామిని, బాలా త్రిపుర సుందరి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టారు.

సాగునీరు విడుదల చేస్తున్న డిసి చైర్మన్ భాస్కర రాజు

తాళ్లరేవు మండలానికి సాగునీరు విడుదల

ప్రజాశక్తి -తాళ్లరేవు

మండలానికి సంబంధించిన శివారు భూములకు శుక్రవారం సాగునీటిని విడుదల చేశారు. స్థానిక ఇరిగేషన్ కార్యాలయం వద్ద ఉన్న డివైడింగ్ డామ్ వద్ద డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వేగేశ్న భాస్కరరాజు పూజలు నిర్వహించి సౌత్ ఛానల్, నార్త్ ఛానల్‌కు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఎఇ అనూష మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉంగరాల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

చదువుకు అధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి - సామర్లకోట

కూటమి ప్రభుత్వం విద్యార్థుల చదువుకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందని సామర్లకోట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, ఎంఇఒలు వై.శివరామకృష్ణయ్య, పి.పుల్లయ్య అన్నారు. సామర్లకోట జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్ పంపిణీ కార్యక్రమాన్ని పాఠశాల హెచ్‌ఎం రాయుడు విజయలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రవిచంద్ర ప్రసాద్ హాజరై మాట్లాడారు. వల్లూరి దొరబాబు, కొండపల్లి శ్రీనివాస్, దాట్ల శ్రీనివాస్, ఎస్ఎంసి చైర్మన్ పి భవాని, వైస్ చైర్మన్ పచ్చాకుల లోవరాజు, టి.లక్ష్మణదొర, వై.గురుప్రకాశ్, వి.శర్మ, టి.హనుమంతరావు, జి.శ్రీదేవి, విద్యార్థులు, పాల్గొన్నారు.

తల్లికి వందనంలో కోత సిగ్గు చేటు

ప్రజాశక్తి-కాకినాడ

ఎన్నికల సమయంలో చదువుతున్న ప్రతి విద్యార్థికీ రూ.15 వేలు ఇస్తామని చెప్పిన కూటమి ప్రభుతం నేడు పాఠశాల అభివృద్ధి పేరుతో రూ.2 వేలు కోతపెట్టడం దుర్మార్గమని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగాసూరిబాబు అన్నారు. స్థానిక జ్యోతిరావు పూలే విగ్రహం సెంటర్ వద్ద విద్యార్థులతో ధర్నా నిర్వహించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు మాట్లాడుతూ పేద మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వం ఇచ్చే 15 వేలు విద్యార్థుల విద్యకు కొద్దో గొప్పో ఉపయోగపడతాయని, ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజులు కట్టడానికి దోహద పడతాయని భావించారన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు వేయడానికి అనేక షరతులు పెడుతూ పాఠశాల అభివద్ధికి అంటూ రూ.2 వేలు కోత విధించడం చిగ్గుచేటన్నారు. కొంతమందికైతే సాంకేతిక సమస్యలంటూ ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నట్టు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం చదువుకునే ప్రతి ఒక్క విద్యార్థికీ ఎలాంటి షరతులు లేకుండా తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేసి రూ.15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా విద్యార్థులను కలుపుకొని నిరసనలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రోహిత్, గమినియేలు, రోహిత్‌కుమార్, మహేష్ పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

ఆదిత్యలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్

ప్రజాశక్తి-గండేపల్లి

ఆదిత్య యూనివర్సిటీ యూనివర్శల్ హ్యూమన్ వాల్యూస్ సెల్ ద్వారా యూనివర్శల్ హ్యూమన్ వాల్యూస్ అనే అంశంపై 8 రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభమైనట్టు ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి తెలిపారు. ప్రస్తుత సమాజంలో విద్యతో పాటు మానవతా విలువలు కూడా విద్యార్థులకు ఎంతో అవసరమని, దానికి గాను విద్యార్థులలో మనవతా విలువలు పెంపొందించడంలో ఫ్యాకల్టీ తోడ్పాటు కూడా ఉండాలని ఆయన తెలిపారు. ఎఐసిటియు ప్రతినిధి ప్రొఫెసర్ ఎన్.సునీల్ కుమార్ నేతత్వంలో అధ్యాపక వృత్తిలో హ్యూమన్ వాల్యూస్ తదితర అంశాలపై ఈ 8 రోజుల కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎంబి.శ్రీనివాస్, ఫ్రెష్ మ్యాన్ విభాగం అసోసియేట్ డీన్ డాక్టర్ ఎ.వానతి, ప్రోగ్రామ్స్ కో ఆర్డినేటర్స్ డాక్టర్ ఆర్.సుధాకర్ రెడ్డి, పి.సూర్య వెంకట్, ఆదిత్య యూనివర్సిటీ, ఇంజినీరింగ్ కళాశాలల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్యాకల్టీ ప్రోగ్రామ్‌లో పాల్గొన్న ఆదిత్య సిబ్బంది

యూనిఫాం, పాఠ్య పుస్తకాలు అందించాలి

ప్రత్తిపాడు : మండలంలోని విద్యార్థులకు తక్షణమే యూనిఫాం, పాఠ్యపుస్తకాలు అందజేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎంఇఒ రాజబాబుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు నరసింహమూర్తి, మణికంఠ మాట్లాడుతూ 12వ తేదీ నుండి పాఠశాలలు తెరిచారని విద్యార్థులకు ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. వపాఠశాలలో సరైన వసతులు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

సమస్యలపై గళమెత్తిన ప్రజా ప్రతినిధులు

ప్రజాశక్తి-గొల్లప్రోలు

తాగునీరు, విద్యుత్, కాలువ పూడికతీత పనులపై సర్పంచులు, ఎంపిటిసిలు మండల సమావేశంలో గళమెత్తారు. శుక్రవారం గొల్లప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అరిగెల అచ్చియమ్మ అధ్యక్షతన ఎంపిడిఒ కె.స్వప్న ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జెడ్‌పిటిసి సభ్యుడు ఉలవకాయల లోవరాజు మాట్లాడారు. సీతానగరం, వీర్రాజు కాలువల పూడికతీత పనులు సరిగా జరగలేదని, ఉపాధి హామీ పథకంలో చేపట్టిన కాలువ పూడికతీత పనులను ఇరిగేషన్ అధికారులు అదే కాలువలు తవ్వినట్టుగా చూపిస్తూ బిల్లులు చేస్తున్నారన్నారు. మండలంలో అక్రమ మద్యం ఏరులై పారుతోందని, బెల్ట్ షాపుల్లోనే కాక మద్యాన్ని రోడ్లపక్క కూడా పెట్టి అమ్ముతున్నారని తెలిపారు. మల్లవరం సర్పంచ్ మణి బాబు మాట్లాడుతూ గ్రామంలో తాగునీరు విద్యుత్ సమస్య పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో తహశీల్దారు కెవివి.సత్యనారాయణ, ఎపిఒ గంగా భవాని, ఎంఇఒ బి.శివప్రసాద్, వైస్ ఎంపిపి మంగ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అచ్చియమ్మ

ఎస్‌టిఒ జహీరుద్దీన్‌కు సన్మానం

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక ట్రెజరీ అధికారి ఎండిజహీరుద్దీన్ బదిలీపై వెళ్ళడంతో ఆయనను పెన్షనర్ల సంఘం, ఉపాధ్యాయ, ఎన్‌జిఒ సంఘాల సభ్యులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణంలో సీనియర్ అసిస్టెంట్ వి.గణపతి అధ్యక్షతన సన్మాన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు తోలేటి సూర్యనారాయణ మాట్లాడుతూ ఎస్‌టిఒ జహీరుద్దీన్ చాలా చక్కగా ఇక్కడ పని చేశారని, ఉపాధ్యాయులు, పెన్షనర్స్, ఎన్‌జిఒలకు చక్కటి సేవలందించారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మల్లేశ్వరరావు, అమృతరావు, హెచ్‌విఆర్.జోషి, మారిశెట్టి వీరభద్రరావు, బొగ్గవరపు కామరాజ్ కుమార్, అగ్రికల్చర్ ఎడి గంగాధర్ కుమార్, చంద్రమౌళి వెంకట శాస్త్రి, డివిడి.ప్రసాద్, గోన చక్ర రావు జి.రామలింగేశ్వరరావు, సిహెచ్.సూర్యప్రకాశరావు, బోడా సోమరాజు, కె.కృష్ణబాబు, కె.చక్రధర రావు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్ నిఘా

ప్రజాశక్తి-గండేపల్లి

అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్‌తో నిఘా ఏర్పాటు చేసినట్టు ఎస్ఐ శివనాగు తెలిపారు. మురారి గ్రామంలో సారా బట్టీపై దాడి చేసి ఒకరిని అరెస్టు చేశారమని, 400 లీటర్స్ బెల్లపు ఊటను ధ్వసం చేశామని శివనాగు తెలిపారు. స్కూలుకి వెళ్లకుండా ఆటలాడుతున్న విద్యార్థులను గుర్తించి వారికి స్కూలుకు వెళ్లాలని కౌన్సిలింగ్ చేశారు.

ఇటిసి ప్రిన్సిపల్‌గా ప్రసాద్

ప్రజాశక్తి -సామర్లకోట

సామర్లకోట విస్తరణ శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్‌గా కెఎన్‌వి. ప్రసాద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు పెద్దాపురం మండల డిడిఇఎగా బాధ్యతలు నిర్వహించిన ప్రసాద్ ప్రమోషన్‌పై విస్తరణ శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్‌గా బదిలీపై వచ్చారు. గతంలో పలు మండలాల్లో ఎంపిడిఒగా, విస్తరణ అధికారిగా, ఇదే విస్తరణ శిక్షణ కేంద్రంలో ఫ్యాకల్టీగా ప్రసాద్ పని చేశారు. శిక్షణా కేంద్ర అధికారులు, సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కోర్సు కో ఆర్డినేటర్ కె.సుశీల, సహాయ కో ఆర్డినేటర్ కెఆర్.నిహారిక, ఫ్యాకల్టీలు ఎం.చక్రపాణిరావు, టి.రామకృష్ణ, వి.జగన్నాథం, ఎ.రవిశంకర్, బి.ఆంజనేయులు, కంప్యూటర్ ఫ్యాకల్టీ ఎస్‌కె.ఖాజా పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రసాద్

రేషన్ షాప్‌లో తహశీల్దారు తనిఖీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

రాయభూపాలపట్నంలోని రేషన్ షాపును శుక్రవారం తహశీల్దారు సిహెచ్.వెంకటలక్ష్మి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె నిత్యావసర సరుకులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఇప్పటివరకు ప్రజలకు అందజేసిన సరుకులు వివరాల రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ రేషన్ షాపు ద్వారా నూరు శాతం మందియితీ రేషన్ బియ్యం పంపిణీ చేసినట్టు తెలిపారు.

పటవల సాగునీటి కాలువలు ఆధునికీకరణ

ప్రజాశక్తి-తాళ్లరేవు

మండలంలోని పటవల సాగునీటి కాలువల ఆధునికీకరణ పనులు వేగవంతంగా నిర్వహిస్తున్నారు. మంజేరు డిస్ట్రిబ్యూటరీ కమిటీ వైస్ చైర్మన్ కొత్తూరు కాశీ ఈశ్వరుడు ఆధ్వర్యంలో మంజేరు ప్రధాన కాలువ నుంచి పటవల వరకు ఉన్న మెయిన్ ఛానల్ పనులు ఇప్పటికే పూర్తి చేశారు. శుక్రవారం పటవల సౌత్ బ్రాంచ్ పనులు యంత్రం సహాయంతో చేపట్టారు. మొత్తంగా పటవల నీటి సంఘం పరిధిలో 9 కిలోమీటర్ల మేర పనులు చేస్తున్నట్లు కాశీశ్వరుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుండుపల్లి శ్రీనివాస్, మేడిశెట్టి గోపాల్, రైతులు సిద్ధన శివప్రసాద్, కొటికలపూడి చక్రం, సిద్ధన శివప్రసాద్ పాల్గొన్నారు.

హిమజ శ్రీవాణిలో విలువలతో కూడిన విద్య

ప్రజాశక్తి-గండేపల్లి

హిమజ శ్రీవాణి విద్యాసంస్థలో ఉన్నత విలువలతో పాటు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నట్లు స్కూల్ కరస్పాండెంట్ తొండాపు కుబేర్ చక్రవర్తి తెలిపారు. మండలంలోని మురారిలో పక్కా బిల్డింగ్‌తో వ్యవస్థాపకులే ఉపాధ్యాయులుగా 2024-25లో విద్యా సంస్థను స్థాపించినట్లు తెలిపారు. మురారి, పరిసర గ్రామాలైన సీతారాంపురం, కలవచర్ల, గాదరాడ, గండేపల్లి, రామయ్యపాలెం, సింగంపాలెం, వంల్లో వల్లి గ్రామాల నుంచి వచ్చిన విద్యార్థులకు భవిష్యత్తు బంగారు బాట వేయడంలో హిమజ శ్రీవాణి విద్యా సంస్థ ముందంజలో ఉంటోందన్నారు. గండేపల్లి మండలంలో మురారిలో ఏకైక ఇంగ్లీష్ మీడియం విద్యాసంస్థగా అందరి మన్ననలూ పొందుతోందని తెలిపారు. లాభాపేక్ష చూసుకోకుండా పేద మధ్య తరగతి, వర్గాల పిల్లలకు తక్కువ ఫీజులతో నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్య అందించాలనే లక్ష్యంతో విద్యాసంస్థను స్థాపించినట్లు తెలిపారు. విద్యార్థులు సాధించిన ప్రగతిని చూసి వారి తల్లిదండ్రులు చాలా సంతృప్తి పొందారని ఆయన తెలిపారు. తమ ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల నమ్మకం తమ సంస్థకు పెట్టుబడి అన్నారు.

కుబేర్ చక్రవర్తి, కరస్పాండెంట్

హిమజ శ్రీవాణి విద్యా సంస్థ భవనం

పాఠశాల ప్రత్యేకతలు

- ఎల్‌కెజి నుంచి ఐదో తరగతి వరకు సెంట్రల్ సిలబస్
- ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు స్టేట్ సిలబస్
- వ్యవస్థాపకులే ఉపాధ్యాయులుగా గల విద్యా సంస్థ
- అర్హత, అంకితభావం గలిగిన ఉపాధ్యాయులతో బోధన
- ప్రశాంత వాతావరణం, విశాలమైన తరగతి గదులు
- సిసి కెమెరాల పర్యవేక్షణ
- కంప్యూటర్ ల్యాబ్ సదుపాయం
- విద్యతోపాటు, నైతిక విలువలు పెంపొందించుట
- మ్యాథమెటిక్స్, వేదిక్ మ్యాథ్స్, అబాకాస్‌పై శ్రద్ధ
- వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ
- క్రీడలకు ప్రాధాన్యత, శారీరక ఆరోగ్యం పెంపుదల
- విద్యార్థుల వ్యక్తిగత వికాసం

నేరాలు ఘోరాలు

విద్యుత్ షాక్‌తో కౌలు రైతు మృతి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

పంట పొలాల్లో పనిచేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై కౌలు రైతు మృతి చెందాడు. మండలంలోని పులిదిండి, వెలిచేరు గ్రామాల పంట పొలాల సమీపంలో శుక్రవారం ఈ చోటుచేసుకుంది. స్థానిక వివరాలు ప్రకారం.. మండలంలోని వెలిచేరు గ్రామానికి చెందిన తోట పోసి బాబు (32) ఇద్దరు కుమారులు, భార్య ఉన్నారు. పులిదిండి సమీపంలో 5 ఎకరాల వరకు పొలాన్ని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసుకుంటున్నాడు. ఈ తరుణంలో శుక్రవారం సాయంత్రం పొలానికి పురుగుల మందు పిచికారీ చేస్తుండగా మోటర్ దగ్గర ఉన్న జివైర్‌కి 11 కెవి విద్యుత్తు ప్రవహించడంతో విద్యుత్ షాక్‌కి గురై అక్కడికక్కడే మతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహానికి. పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు

రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - ఆలమూరు

పేద ప్రజలకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా సివిల్ సప్లై అధికారులు శుక్రవారం పట్టుకున్నారు. అశోక్ లేలాండ్ వాహనంలో అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారనే పక్కా సమాచారం మేరకు మండలంలోని జొన్నాడ సెంటర్ వద్ద సివిల్ సప్లై అధికారులు పట్టుకున్నట్లు ఎస్ఐ అశోక్ వివరించారు. ఆ వాహనంలో 42 బస్తాలలో 2 టన్నుల 110 క్వింటాళ్ల రేషన్ బియ్యం లభ్యమయ్యాయన్నారు. దీని విలువ సుమారు రూ.97 వేలు ఉంటుందని, ఎంఎస్ఒ సిహెచ్‌ఎస్ఓ పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు 6ఎ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

యువకుని ఆత్మహత్య

ప్రజాశక్తి - కొత్తపేట

తండ్రి మందలించడంతో యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరల్లోకెళ్తే మండల పరిధిలోని పలివెల గ్రామం. శేరేపాలెం గ్రామానికి చెందిన తూల సతీష్ (31) పనికి వెళ్లి వచ్చిన డబ్బులతో రోజు తాగుతూ వస్తున్నాడని తండ్రి సూర్యారావు గురువారం మందలించాడు. దీంతో సతీష్ గదిలోకి వెళ్లి ఎంతసేపటికి రాకపోగా ఒకసారిగా శబ్దం రావడంతో వెళ్లి చూసేసరికి ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నాడు. దీంతో స్థానికుల సహాయంతో సతీష్‌ను వెంటనే కొత్తపేట ఏరియా ఆసుపత్రి తరలించగా వైద్యులు పరీక్షలు నిర్వహించి మృతి చెందినట్లు తెలిపారు తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ జి.సురేంద్ర కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి- నల్లజర్ల

నల్లజర్ల ప్రియాంక కన్వెన్షన్ హాల్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి శుక్రవారం మృతి చెంది ఉన్నట్లు నల్లజర్ల సిఐ రాంబాబు తెలిపారు. ఎవరికైనా ఈ వ్యక్తి వివరాలు తెలిస్తే పోలీస్‌స్టేషన్‌లో లేదా, 9440796614 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.

రెడ్ బుక్ రాజ్యాంగానికి ఎదురుదెబ్బ

ప్రజాశక్తి-కిర్లంపూడి

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న రెడ్ బుక్ రాజ్యాంగానికి సుప్రీంకోర్టులో సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాస్ అక్రమ అరెస్టు కేసులో ఎదురుదెబ్బ తగిలిందని వైసిపి నియోజకవర్గ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. కిర్లంపూడిలో మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం నివాసంలో అన్నవరం, సిరిపురం గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్తలు ముద్రగడ గిరిబాబును మర్యాద పూర్వకంగా కలిశారు. గిరిబాబు మాట్లాడుతూ గ్రామాల్లో వైసిపిని బలోపేతం చేసే విధంగా పని చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సరమర్ల మధు బాబు, గణేశుల లక్ష్మణ స్వామి, గొల్లపల్లి కాశి, మాజీ సర్పంచ్ మజ్జూరి సూర్యనారాయణ, మజ్జూరి రామలింగేశ్వరరావు, సోము సూర్యుడు పాల్గొన్నారు.

కొండపల్లికి ఘన సత్కారం

ప్రజాశక్తి -సామర్లకోట

12వ అంతర్జాతీయ బీచ్ కబడ్డీ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన టీము మేనేజర్ కొండపల్లి శ్రీనును ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ కబడ్డీ క్రీడా రంగంలో కొండపల్లి శ్రీనివాస్ అందిస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. అనంతరం కొండపల్లి శ్రీనును పూలమాలలో సాలు వాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, యార్లగడ్డ చిన్ని, బలుసు వాసు కార్యకర్తలు పాల్గొన్నారు.

జగ్గంపేటలో కార్డన్ సెర్చ్

ప్రజాశక్తి - జగ్గంపేట

ప్రజలను అప్రమత్తం చేసేందుకు కార్డన్ సెర్చ్ నిర్వహించినట్లు సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపారు. స్థానిక నెహ్రూ కాలనీలో ఆయన జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి ఎస్ఐలు రఘునాథరావు, యువి.శివ నాగబాబు, సతీష్, ఎస్‌పి కార్యాలయ ప్రత్యేక పోలీసు బలగాలతో కలిసి శుక్రవారం కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. కాలనీలోని ఇళ్లను, బైకులను పరిశీలించారు. ఈ పరిశీలనలో రికార్డులు లేని బైకులను గుర్తించారు. కొత్త, అనుమానాస్పద వ్యక్తులు కాలనీకి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. తెలియని వ్యక్తులకు ఇళ్లను అద్దెకు ఇవ్వొద్దన్నారు.

ఉపాధి అవకతవకలపై విచారణ

ప్రజాశక్తి-పిఠాపురం

మండలంలోని బి.కొత్తూరులో ఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధి పనుల్లో అవకతవకలకు పాల్పడ్డారన్న గ్రామస్తుల ఫిర్యాదుపై ఎపిడి వసంత మాధవి శుక్రవారం విచారణ చేపట్టారు. పంట కాలువల శుభ్రత నేపథ్యంలో నేమ్ బోర్డులు ఏర్పాటుకు రూ.76,000 విడుదల అయితే ఆ నిధులు వినియోగించలేదన్నారు. కొబ్బరి చెట్లు వేయకుండా వేసినట్లు చూపించారని, గడ్డి పెంపకంలో రైతు పేరుతో సొమ్ములు స్వాహా చేశారని, పలువురు పనులు చేయకపోయినా చేసినట్లు మస్తర్లు వేశారని పనులు కూడా సక్రమంగా చూపించడం లేదని, మస్తర్లు వేసి సొంత పొలాల్లో పనులు చేసుకుంటున్నారన్నారని గ్రామస్తులు తెలిపారు. వీటిపై ఎపిడి వసంత మాధవి కూలీల నుంచి స్టేట్‌మెంట్లు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

కృష్ణయ్యనాయుడుకు నివాళి

ప్రజాశక్తి - యానాం

ఫ్రెంచ్ కాలంలో యానాం పట్టణ మేయర్‌గా వ్యవహరించిన సమతం కృష్ణయ్య నాయుడి వర్ధంతి శుక్రవారం సమాచార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక రాజీవ్ బీచ్ వద్ద కృష్ణయ్య నాయుడు విగ్రహానికి ఆర్ఎఒ మునిస్వామి, సిఐ అడలరసన్, ట్రాఫిక్ ఎస్ఐ శేరు నూకరాజు, కొల్లు ప్రసాద్ తదితరులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కృష్ణయ్య నాయుడు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

డ్రైవింగ్ లైసెన్స్‌కు ఆధార్ లింక్

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి వ్యాప్తంగా నాలుగు రీజియన్లలో డ్రైవింగ్ లైసెన్స్‌లకు ఆధార్ నంబర్ లింక్ సరిగా అయిందో లేదో సరి చూసుకోవాలని పుదుచ్చేరి ట్రాన్స్‌పోర్టు కమిషనర్ శివకుమార్ ఒక ప్రకటనలో కోరారు. అన్ని వాహనాల రిజిస్ట్రేషన్లకు, డ్రైవింగ్ లైసెన్సుకు ఒటిపి ఆధారిత సేవలు కేవలం వాహన యజమాని మొబైల్ నంబర్ నుంచే జరుగుతాయన్నారు.

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

ప్రజాశక్తి - యానాం

యానాం ప్రాంతంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో 9వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు స్థానిక ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ శుక్రవారం ఉచితంగా సైకిళ్లపంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ అశోక్ మాట్లాడుతూ కమలా నెహ్రూ బాలికల పాఠశాలలో 22 మందికి, రాజీవ్ గాంధీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 51 మందికి, మహాత్మా గాంధీ ప్రభుత్వ బాలుర పాఠశాలలో 16 మందికి, కామిశెట్టి శ్రీవర ప్రసాదరావు నాయుడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల కనకాల పేటలో 31 మందికి ఉచితంగా సైకిల్స్ పంపిణీ చేసినట్టు తెలిపారు. మిగిలిన పాఠశాలల్లో ఆయా పాఠశాల హెచ్‌ఎంల ద్వారా సైకిళ్ల అందజేయాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్, ఎడిపిసి కమిడి ప్రభాకర్, చింతా జోగి, పాల్గొన్నారు.

నేడు తాగునీటి సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - యానాం

స్థానిక కనకాలపేట వాటర్ వర్క్సులో నిర్వహణ, ఫిల్టర్ బెడ్స్ మరమ్మతులు పనుల నేపథ్యంలో శనివారం సాయంత్రం కనకాలపేట, గణపతి నగర్, యుకెవి.నగర్, భీమ్ నగర్, పెద్దిరెడ్డి గార్డెన్స్, కోన గార్డెన్స్, ఫ్రాన్స్‌తిప్ప ఏరియాలలో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ప్రజా పనుల శాఖ ఎఇ కాళ్ల నాగరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు తాగునీటిని ముందుగానే నిల్వ చేసుకోవాలని సూచించారు.

పాలిటెక్నిక్‌లో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - యానాం

స్థానిక డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను వివిధ డిప్లొమో కోర్సుల్లో మొదటి సంవత్సరం ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ వేలాయుధం శుక్రవారం ప్రకటనలో తెలిపారు. డిప్లొమో ఇన్ సివిల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, కంప్యూటర్ ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి 10వ తరగతి ఉత్తీర్ణులైనవారు అర్హులన్నారు. పుదుచ్చేరితో పాటు ఇతర రాష్ట్ర నివాసితులు సైతం దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. దరఖాస్తులను జూన్ 20వ తేదీ లోగా సమర్పించాలని, జూన్ 25న కౌన్సిలింగ్, ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు.

సంఘ సేవలో భాగస్వాములు కావాలి

ప్రజాశక్తి కాకినాడ రూరల్

వృద్ధాప్యంలో మానసిక ఆరోగ్యం కోసం వృద్ధులు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు బుద్ధరాజు సత్యనారాయణ రాజు పేర్కొన్నారు. స్థానిక బోట్ క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. శారీరక ఆరోగ్యానికి, మానసిక ఆరోగ్యానికి అవినాభావ సంబంధం ఉందన్నారు. మనస్సు అనవసర చికాకులకు, ఆందోళనకు గురైతే శారీరక ఆరోగ్యం కూడా దెబ్బతింటుందన్నారు. వృద్ధాప్యంలో జీవితం ప్రశాంతంగా నడవడానికి సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని బుద్ధరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, ప్రసాద్ నాయుడు, చింతపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కుట్టు పనిపై పెరుగుతున్న ఆసక్తి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

నేడు చాలామంది మహిళలు కుట్టు పని కళపై ఆసక్తి చూపుతూ ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలలో శిక్షణ పొందుతున్నారని కుట్టు శిక్షణ ఇస్తున్న శ్రీలక్ష్మి పేర్కొన్నారు. రమణయ్యపేట అడబాల ట్రస్ట్ కార్యాలయంలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో జాతీయ కుట్టు యంత్ర దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో విడతల వారీగా ఉచితంగా కుట్టు శిక్షణలో తర్ఫీదునిస్తున్నట్లు శ్రీలక్ష్మి తెలిపారు.

అడ్డకొండ భూములను పేదలకు కేటాయించాలి

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని మల్లిసాల, గండేపల్లి మండలంలోని కె.గోపాలపురం మధ్య ఉన్న అడ్డ కొండ భూములను ఆయా గ్రామాల పేదలకు కేటాయించాలని ఎపి రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం మల్లిసాల అడ్డ కొండ భూమిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాలుగు దశాబ్దాలుగా అడ్డుకొండ భూమి గురించి పోరాటం చేస్తున్నట్టు తెలిపారు. ఆ భూములను ఎదలకు కేటాయించి, పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎపిఆర్‌సిఎస్ రాష్ట్ర నాయకులు కొండ దుర్గారావు, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వల్లూరు రాజబాబు, ఎఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు కుంచే అంజిబాబు, కడితే సతీష్, డొక్కులూరి సంగీత, రెడ్డి దుర్గాదేవి, కర్నాకుల రామలింగేశ్వర రావు, దేశెట్టి సురేష్, జాను, అబ్బులు, వేమగిరి వెంకటేశ్వరరావు, ఆకుమర్తి పెద్ద, పందిరి నాగార్జున, కృష్ణ పాల్గొన్నారు.

వర్మి కంపోస్ట్‌తో నాణ్యమైన దిగుబడి

ప్రజాశక్తి - పెద్దాపురం

వర్మి కంపోస్టు సేంద్రీయ ఎరువును పంటలకు ఉపయోగించడం ద్వారా నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ సుజాత అన్నారు. స్థానిక జిల్లా ఏరువాక కేంద్రంలో వ్యవసాయ పరపతి సంఘం ఎరువుల డీలర్ల సర్టిఫికెట్ కోర్సు, తూర్పు గోదావరి, కోనసీమ జిల్లాల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ప్రతినిధులకు సమగ్ర పోషణ యాజమాన్యంపై 15 రోజుల సర్టిఫికెట్ కోర్స్ శిక్షణా కార్యక్రమంలో శుక్రవారం ఆమె ప్రసంగించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ చల్లా వెంకట నరసింహారావు, డాక్టర్ మానుకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమంలో పలువురు శాస్త్రవేత్తలు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. డాక్టర్ నరసింహారావు మాట్లాడుతూ వర్మి కంపోస్టు లభ్యత, వాటి వినియోగం వల్ల ప్రయోజనాలు అర్థమయ్యే రీతిలో వివరించారు. అనంతరం శిక్షణ పొందుతున్న వారిని సామర్లకోటలోని జీవన ఎరువుల కేంద్రం వద్ద విజ్ఞాన యాత్ర నిర్వహించారు. వ్యవసాయాధికారి సిహెచ్.పద్మ ఆధ్వర్యంలో వివిధ జీవన ఎరువుల తయారీ, వినియోగంపై అవగాహన కల్పించారు.

సామూహిక అక్షరాభ్యాసం

ప్రజాశక్తి - గోకవరం

మండలంలోని రంపఎర్రంపాలెంలోని 1వ నెంబర్ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ తంటికొండ సెక్టార్ సూపర్ వైజర్ ఎల్.రంజిని ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదేళ్లలోపు పిల్లలందరినీ ప్రయివేటు పాఠశాలలకు పంపకుండా, అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యతో పాటు ప్రభుత్వం అందించే పౌష్టికాహారంతో పిల్లల శారీరక, మానసిక వికాసం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు టి.బొజ్జమ్మ, కె.కృష్ణవేణి, కె.మైథిలి, జి.అమ్మాణీ, పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద తొలగించిన తుప్పలు

ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద తుప్పలు తొలగింపు

ప్రజాశక్తి - జగ్గంపేట

మండల కేంద్రమైన జగ్గంపేటలో ట్రాన్స్ ఫార్మర్‌కు పట్టిన తుప్పలను తొలగించారు. గత గురువారం ప్రజాశక్తిలో అల్లుకుపోతున్న నిర్లక్ష్యం అనే శీర్షికన పద్మనాభ నగర్, మంచినీటి చెరువు గట్టు సమీపంలోని ట్రాన్స్ ఫార్మర్ల వద్ద పొదలు తీగలను తాకుతున్నాయనే వార్తకు విద్యుత్ శాఖ ఎఇ పి.మాధురి స్పందించారు.

పంచాయతీరాజ్ బలోపేతానికి ప్రసాదరావు కృషి

ప్రజాశక్తి - పెద్దాపురం

పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి డిఎల్‌డిఒ ప్రసాదరావు చేసిన సేవలు ఎనలేనివని డ్వామా పీడీ వెంకటలక్ష్మి అన్నారు. పెద్దాపురం డిఎల్‌డిఒగా విధులు నిర్వహించి సామర్లకోట టిటిసి ప్రిన్సిపాల్‌గా బదిలీ అయిన ప్రసాదరావు సన్మాన సభలో ఆమె మాట్లాడారు. ఎంపిడిఒ శ్రీలలిత అధ్యక్షతన జరిగిన ఈ సన్మాన సభలో డిఎల్‌డిఒలు శ్యామల, వాసుదేవరావు, ఎపిడి వసంత మాధవి, అబ్రహాం లింకన్, విజయభాస్కర్, ఎంపిడిఒలు అనుపమ, కుమార్ బాబు, రాంబాబు, రాజేశ్వరరావు, ఎపిఒ సుధీర్, ఎఒ ఎం.సత్యనారాయణమూర్తి, రమణ పాల్గొన్నారు.

10 జిల్లాల మాస్టర్ ట్రైనీల శిక్షణ ముగింపు

ప్రజాశక్తి -సామర్లకోట

సామర్లకోట విస్తరణ శిక్షణా కేంద్రం పరిధిలోని 10 జిల్లాలలోని మహిళా సర్పంచులకు ప్రత్యేక శిక్షణ నిచ్చేందుకు మాస్టర్ ట్రైనీలకు 4 రోజుల శిక్షణా కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ నెల 10వ తేదీ నుంచి జిల్లాకు నలుగురు చొప్పున ఆయా జిల్లాలకు చెందిన ఎంపిడిఒ, డిప్యూటీ ఎంపిడిఒ, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ అందించినట్టు ప్రిన్సిపల్ జి.రమణ తెలిపారు. కాగా శిక్షణ ముగించుకున్న మాస్టర్ ట్రయనీలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోర్స్ కో ఆర్డినేటర్ కె.సుశీల, సహాయ కోర్సు కో ఆర్డినేటర్ కెఆర్.నిహారిక, ఫ్యాకల్టీలు ఎం.చక్రపాణిరావు, టి.రామకృష్ణ, వి.జగన్నాథం, ఎ.రవిశంకర్, బి.ఆంజనేయులు, కంప్యూటర్ ఫ్యాకల్టీ ఎస్‌కె.ఖాజా మొహిద్దీన్ పాల్గొన్నారు.

స్ఫూర్తి వంతంగా ఎన్‌సిసి శిబిరం

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఎన్‌సిసి క్యాంప్ స్ఫూర్తివంతంగా సాగుతోంది. సుమారు 400 మంది క్యాడెట్లతో ఈ క్యాంప్ ప్రారంభమయ్యింది. జూన్ 20 వరకూ ఈ క్యాంప్ ఉంటుందనిక్యాంపు కమాండెంట్ గ్రూప్ కెప్టెన్ పి.ప్రవీణ్ బాబు తెలిపారు.

ఆలయం వద్ద అన్నదానం

ప్రజాశక్తి-తాళ్లరేవు

కోరంగి పంచాయతీ బొడ్డు చినవెంకటాయపాలెంలో బాల కనకదుర్గాదేవి ఆలయం వద్ద శుక్రవారం అన్నదానం నిర్వహించారు. కర్రి నూకరాజు, మాజీ సర్పంచ్ బర్రె లక్ష్మీనరసిహరాజు, దోమ రామారావుల ఆధ్వర్యంలో అర్చకుడు కొండవీటి శ్రీరామ్ పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో కొపనాతి కాసుబాబు, నాగమణి దంపతులు, కుటుంబ సభ్యులు కార్తీక్ సహకారంతో అన్నదానం చేశారు.

హెల్మెట్ ధారణ తప్పనిసరి

ప్రజాశక్తి-తాళ్లరేవు

బైకులు నడిపే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరంగి ఎస్ఐ పి.సత్యనారాయణ సూచించారు. పి.మల్లవరం చెక్ పోస్టు వద్ద వాహనదారులకు ఆయన శుక్రవారం అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలలో అధిక శాతం మరణాలకు కారణం హెల్మెట్ లేకపోవడమేనని అన్నారు. మనం చేసే చిన్న తప్పిదం వల్ల కుటుంబాలు జీవితాంతం బాధ పడాల్సిన పరిస్థితి ఎదురౌంతుందన్నారు. ఇప్పటి నుండైనా ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించి ప్రమాదాలలో ప్రాణాలు కాపాడుకోవాలని కోరారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

నవోదయలో సంస్కృత భాషపై శిక్షణ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక నవోదయ విద్యాలయలో సంస్కృత భాషపై శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపల్ బి.సీతాలక్ష్మి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లెర్న్ వన్ మోర్ ఇండియన్ లాంగ్వేజెస్‌లో భాగంగా ఈ విద్యాలయలో సంస్కృత భాషపై శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 9వ ప్రారంభమైన ఈ శిక్షణా శిబిరం ఈ నెల 14 వరకూ కొనసాగుతుందన్నారు. సుమారు 200 మంది విద్యార్థులు ఈ శిక్షలా శిబిరంలో సంస్కృతంపై శిక్షణ పొందుతున్నారన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె.రామకృష్ణయ్య, హిందీ టీచర్ ఎం.భాస్కర్ రావు, ఆర్ట్స్ టీచర్ పి.వీరాస్వామి, ఉపాధ్యాయులు ఎస్.సత్యనారాయణ, నగేష్, కృష్ణవేణి, సత్య ప్రకాష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

పేపరు ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం ప్రిన్సిపల్ సివిలు జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు
O.S. No. 165 of 2019
Between:
పరకాల శ్రీరామ్ -వాది
AND
కంపా (తెల్లం) పోశమ్మ -ప్రతివాది
To:
ప్రతివాది: కంపా (తెల్లం) పోశమ్మ
కంపా (తెల్లం) పోశమ్మ), W/o. లేటు కంపా రవిప్రసాద్, హిందూ, ఎంప్లాయ్, డో.నెం. 38-2-48/8, పడమట వీధి, ఏలూరు, ఏలూరు JCJC., ఏలూరు జిల్లా.
పై నంబరు దావా ది. 30-06-2025వ తేదీన పై కోర్టు నందు వాయిదా అయివున్నది. పై దావా నందు మీకు ఏదైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టున ది. 30-06-2025వ తేదీన ఉదయం 10.30 గంటల నుండి మీరు స్వయంగా గాని, మీ న్యాయవాదితో గాని శ్రీ కోర్టు వారి ముందు హాజరు అయి మీ వాదనను తెలుపుకొనవలెను. లేని యెడల మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్పు చెబుదురు.
(శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం)
పెద్దాపురం M.K.మొహియుద్దీన్
ది.02-05-2025 అడ్వకేట్, పెద్దాపురం

పేపరు ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం ప్రిన్సిపల్ సివిలు జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు
I.A. No. 435 of 2019 in O.S. No. 165 of 2019
Between:
పరకాల శ్రీరామ్ -పిటీషనర్
AND
కంపా (తెల్లం) పోశమ్మ -రెస్పాండెంటు
To:
రెస్పాండెంటు: కంపా (తెల్లం) పోశమ్మ
కంపా (తెల్లం) పోశమ్మ), W/o. లేటు కంపా రవిప్రసాద్, హిందూ, ఎంప్లాయ్, డో.నెం. 38-2-48/8, పడమట వీధి, ఏలూరు, ఏలూరు JCJC., ఏలూరు జిల్లా.
పై నంబరు పిటిషన్ ది. 30-06-2025వ తేదీన పై కోర్టు నందు వాయిదా అయివున్నది. పై పిటిషన్ నందు మీకు ఏదైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టున ది. 30-06-2025వ తేదీన ఉదయం 10.30 గంటల నుండి మీరు స్వయంగా గాని, మీ న్యాయవాదితో గాని శ్రీ కోర్టు వారి ముందు హాజరు అయి మీ వాదనను తెలుపుకొనవలెను. లేని యెడల మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్పు చెబుదురు.
(శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం)
పెద్దాపురం M.K.మొహియుద్దీన్
ది.02-05-2025 అడ్వకేట్, పెద్దాపురం

పిటీషన్ నోటీసు ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు వారి సముఖమునకు
E.P. No. 68/2019 in O.S. No. 76/2002
Between:
DHr : పెదిరెడ్డి బుచ్చిరాజు
AND
JDrs : తోట లక్ష్మికాంతం (died) వగైరా
JDrs No. 11 మరియు 12:
11. Nadipalli Subbalakshmi, W/o. late Venkataramayya, D.No. 35-1-67, Kanchumarthi Street, Rajahmundry.
12. Kondredi Ranga Tayaru, W/o. Venkateswara Rao, near by D.No. 35-1-67, Kanchumarthi Street, Opposite to Lakshmi Electricals, Rajahmundry.
పై నెంబరు అమలు పిటిషన్ పరిహారం నిమిత్తం మీ పయిన డిక్రీ హోల్డర్ అను వారు పై కోర్టు నందు అమలు పిటిషన్ దాఖలు చేసినందున అందుకు ఆక్షేపణలు తెలియచేయుటకు మీరు పై కోర్టు వారి ఎదుట ది. 09-07-2025వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు హాజరు కావలెను. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియచేయడమైనది.
వాది తరపున అడ్వకేట్
చావలి కృష్ణారావు
అడ్వకేట్, పెద్దాపురం

ఉద్యానవన రైతులతో సదస్సు

నల్లజర్ల : వెంకట రామన్న గూడెం ఉద్యానవన పరిశోధనా సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.రమేష్‌బాబు ఆధ్వర్యంలో దూబచర్లలో ఉద్యాన రైతులతో శుక్రవారం సదస్సు నిర్వహించారు. పార్వతీపురం ఉద్యాన కళాశాలలో బిఎస్‌సి హార్టి కల్చర్ నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు. ఉద్యాన పంటల్లో సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించారు. ఈ మేరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కె.శేషకిరణ్, డాక్టర్ టి.నాగలక్ష్మి, కీటక శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.ఆదర్శ, ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ బి.బాబూరావు, డాక్టర్ జి.రంగన్న, అగ్రికల్చర్ ఇంజినీరింగ్ శాస్త్రవేత్త ఎన్‌వి.గౌతమ్ దీక్షితులు, హార్టికల్చర్ ఆఫీసర్ బబిత, గ్రామ ఉద్యాన సహాయకులు విజయ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ రుణాలపై సదస్సు

చాగల్లు : చాగల్లు స్టేట్ బ్యాంక్ వద్ద శుక్రవారం వ్యవసాయ అనుసంధాన రుణాలపై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ కెపి.నాయుడు మాట్లాడారు. రైతులకు వ్యవసాయం రుణాల నిమిత్తం అవగాహన కల్పించేందుకు ఈ సమావేశాన్ని నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా పలు రుణ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ వేణుగోపాలకృష్ణ మాటాడుతూ సాగు కోసం ప్రభుత్వం బ్యాంకు రుణాలను అందుబాటులోకి తెచ్చిందన్నారు.

NOTICE
IN the Court of the Honourable Prl. Junior Civil Judge, Pithapuram
O.S. 201/2023
Between:
Gatti Surya Prakash ...Plaintiff
Vs
Mohamad Haleem ...Defendant
To:
Mr. Mohamad Haleem, S/o. Vazeer, age 40 years, Occ: Business, D.No. 9-1-33A, Kathulagudem, Pithapuram - 533450.
పై నంబరు దావాలో మీకు ఎన్నిసార్లు సమన్లు పంపించినను మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనుట లేదు. కావున మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది. 17-06-2025న వాయిదా వేసియున్నారు. కావున మీరు ది. 17-6-2025న ఉదయం 10.30 ని॥లకు స్వయంగా గాని, వకీలు గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి వద్ద మీ యొక్క సమాధానం దాఖలు చేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షంన తీర్మానించబడునని తెలియజేయడమైనది.
(By Order of the Court)
K.S.R.BHASKAR
SATYAVANI SRI
Advocates, Pithapuram
Dt: 10-06-2025 Cell: 9440860625

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S. 58/2023
Between:
మోపూరి సుబ్బలక్ష్మి -వాది
AND
పెద్దిరెడ్డి మాణిక్య వల్లి అనే అమ్ములు వగైరాలు -ప్రతివాదులు
To:
1. పెద్దిరెడ్డి మాణిక్య వల్లి అనే అమ్ములు, W/o. రామారావు, C/o. దవులూరి బ్రహ్మాజీరావు, డో.నెం. 68-9-35/1, వెంకన్నబాబు ఫంక్షన్ హాలు దగ్గర, SBI Officers కాలనీ, విద్యుత్ నగర్, కాకినాడ, కాకినాడ జిల్లా.
4. గుర్రం ఆదిలక్ష్మి దేవి, W/o. శేషగిరిరావు, C/o. దవులూరి బ్రహ్మాజీరావు, డో.నెం. 68-9-35/1, వెంకన్నబాబు ఫంక్షన్ హాలు దగ్గర, SBI Officers కాలనీ, విద్యుత్ నగర్, కాకినాడ, కాకినాడ జిల్లా.
5. అడపా స్వరూపదేవి, W/o. నాగేంద్రప్రసాద్, C/o. దవులూరి బ్రహ్మాజీరావు, డో.నెం. 68-9-35/1, వెంకన్నబాబు ఫంక్షన్ హాలు దగ్గర, SBI Officers కాలనీ, విద్యుత్ నగర్, కాకినాడ, కాకినాడ జిల్లా.
దావా షెడ్యూలు ఆస్తి వాది పేర ప్రకటన చేయమని ప్రతివాదుల నుండి స్వాధీనము యిప్పించవలసినదిగాను Consequential Injunction కోరుచూ వాది ప్రతివాదులు 1, 4, 5 యితర ప్రతివాదులపై దావా దాఖలు చేసినారు. 1, 4, 5 ప్రతివాదులకు కోర్టు నుండి దావా సమన్లు అమలు జరుగునందున ప్రత్యామ్నాయ సర్వీసు ప్రతివాదులకు 1, 4, 5 పేపరు ప్రకటన ద్వారా అమలు జరుపవలసినదిగా వుత్తర్వులు యిచ్చియున్నారు. ది. 09-7-2025 సం॥ తేదీని 1, 4, 5 ప్రతివాదులు పైన తెల్పిన వారి కోర్టులో ఉదయం గం॥ 10.30 ని॥లకు స్వయముగా గాని, వకీలు ద్వారా గాని హాజరు అయి ఆక్షేపణలున్న ఎడల తెలియపరచుకొనవలెను.
ఎన్.వి.సూర్యనారాయణ
అమలాపురం వాది తరపు న్యాయవాది
10-6-2025 అమలాపురం

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A. 700/2023, O.S. 58/2023
Between:
మోపూరి సుబ్బలక్ష్మి -పిటిషనరు/వాది
AND
పెద్దిరెడ్డి మాణిక్య వల్లి అనే అమ్ములు వగైరాలు -రెస్పాండెంట్లు/ ప్రతివాదులు
To:
1. పెద్దిరెడ్డి మాణిక్య వల్లి అనే అమ్ములు, W/o. రామారావు, C/o. దవులూరి బ్రహ్మాజీరావు, డో.నెం. 68-9-35/1, వెంకన్నబాబు ఫంక్షన్ హాలు దగ్గర, SBI Officers కాలనీ, విద్యుత్ నగర్, కాకినాడ, కాకినాడ జిల్లా.
4. గుర్రం ఆదిలక్ష్మి దేవి, W/o. శేషగిరిరావు, C/o. దవులూరి బ్రహ్మాజీరావు, డో.నెం. 68-9-35/1, వెంకన్నబాబు ఫంక్షన్ హాలు దగ్గర, SBI Officers కాలనీ, విద్యుత్ నగర్, కాకినాడ, కాకినాడ జిల్లా.
5. అడపా స్వరూపదేవి, W/o. నాగేంద్రప్రసాద్, C/o. దవులూరి బ్రహ్మాజీరావు, డో.నెం. 68-9-35/1, వెంకన్నబాబు ఫంక్షన్ హాలు దగ్గర, SBI Officers కాలనీ, విద్యుత్ నగర్, కాకినాడ, కాకినాడ జిల్లా.
...రెస్పాండెంట్లు/ 1, 4, 5 ప్రతివాదులు
దావా షెడ్యూలు ఆస్తి వాది పేర ప్రకటన స్వాధీనము రెస్పాండెంట్లు/ ప్రతివాదులు 1, 4, 5 మరియు యితర ప్రతివాదులు/ రెస్పాండెంట్లుపై దావా దాఖలు చేయుచూ దావా పర్యవసానము తేలేవరకు దావా షెడ్యూలు ఆస్తికి ఆర్డరు 39, Rule 1&2 సి.పి.సి. ప్రకారం యింజక్షన్ వుత్తర్వులు యిప్పించవలసినదిగా పిటీషనరు/ వాది రెస్పాండెంట్లు/ ప్రతివాదులు 1, 4, 5 మరియు యితర రెస్పాండెంట్లు/ ప్రతివాదులపై IA 700/2023 నెంబరున పిటిషను దాఖలు చేసినారు. 1, 4, 5 రెస్పాండెంట్లుకు కోర్టు ద్వారా నోటీసులు అమలు జరుగనందున ప్రత్యామ్నాయ సర్వీసు పేపరు ప్రకటన ద్వారా నోటీసులు అమలు జరుపవలసినదిగా వుత్తర్వులు యిచ్చియున్నారు. ది. 09-7-2025 సం॥ తేదీని 1, 4, 5 రెస్పాండెంట్లు/ ప్రతివాదులు పైన తెల్పిన వారి కోర్టులో స్వయంగా గాని, వకీలు ద్వారా గాని ఉదయం గం॥ 10.30 ని॥లకు హాజరు అయి ఆక్షేపణలున్న ఎడల తెలియపరచుకొనవలెను.
ఎన్.వి.సూర్యనారాయణ
అమలాపురం వాది తరపు న్యాయవాది
10-6-2025 అమలాపురం